న్యూజెర్సీ కథల పోటీలో ఉత్తమంగా
ఎంపికై రూ. 1000/- గెల్చుకున్న కథ

# లోయ-శిఖరం

అయిదు నిమిషాలాలస్యం అయిందని హడావిడిగా స్కూలుకు పరిగెత్తాడు ప్రమోద్. హెడ్మాస్టరు సత్యం గారు కాగితాలేవో చూస్తున్నారు నిశితంగా. ప్రమోద్‌ను చూస్తూనే ఇదేమిటి హిందీ మాస్టారు! ఈ అన్యాయం, అపుడే మీకు ట్రాన్స్‌ఫర్ వచ్చింది. అంటూ కాగితాన్నందించారు.

క్షణం సేపు-గతుక్కుమన్నాడు ప్రమోద్.

నిజంగానా! అంటూ, ఆర్డర్స్ పరిశీలించాడు. అక్కడికి యాభై కిలోమీటర్ల దూరంలోని బస్సు సౌకర్యం కూడా లేని ప్రమోద్‌ను బదిలీ చేశారు.

ఉద్యోగులను బదిలీ చేయడం వింతేమీకాదు. రూల్స్‌కి విరుద్ధంగా అంతకన్నా కాదు. అయితే ప్రమోద్ ఆ స్కూలుకి మూడు నెలలన్నా నిండలేదు. గత పన్నెండు సంవత్సరాలుగా ఉండి అక్కడ నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయుడే రాజకీయ పలుకుబడినుపయోగించుకుని, వందరోజులు కూడా తిరక్కుండా అక్కడికే వచ్చి తనను బదిలీ చేయించాడు.

అది పూర్తిగా ఇల్లీగల్ ట్రాన్స్‌ఫర్!

అప్పను జిల్లాలో తనకు ధనబలం లేదు. కుల బలం లేదు. రాజకీయ బలగమూలేదు. రెండు మూడువేలు ఖర్చు భరించి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కూ వెళ్ళలేదు.

వెంటనే రిలీవ్ చెయ్యండి! అంటూ వెర్రి ష్టంగా మాస్తున్నాడు. సహోపాధ్యాయులందరూ వద్దు చెయ్యండి, అని చెయ్యండి అంటూ సామ మాట చూపిస్తున్నా, ట్రాన్సిట్ నాడుకుని క్రొత్త స్కూలుకి వెళ్ళడానికే నిశ్చయించుకున్నాడు ప్రమోద్ తన స్థానమేమిటో తనకు తెలిసినవాడు కనక.

❀❀❀

క్రొత్త స్కూల్లో వాతావరణం చాలా ప్రశాంతంగా ఉంది. గత స్కూల్లో క్లాసుకు 70 మందికాగా ఇక్కడ ఇరవైమందే. గ్రామీణ ప్రాంతం కావడాన విద్యార్థులలో వినయ విధేయతలు మెండు.

ప్రధానోపాధ్యాయుడు త్యాగరాజు. విదావస్తుడు. ఆలోచనాపరుడు. నాలుగైదేళ్ళలో రిటైరు కాబోతున్నారు. క్రాఫ్ట టీచరు కామోజీ శృంగార పురుషుడు కాలి దొరికితే కథలు, హాస్యాలు, అనుభవాలు చెప్తూ ఊదర కొట్టుంటాడు. ఆయనకు పనీ తక్కువే మిగతా ఏడుగురు విభిన్న మనస్తత్వాలు.

తను చేరిన నాలుగు రోజులకు సెవు ముగిసిన తరువాత స్కూలుకు వచ్చింది సునీల టీచర్!

మన హిందీ మాస్టారిని చూచారా! పరిచయం చేస్తూ అన్నారు హెడ్మాస్టర్. నమస్తే మాస్టారూ!

ముగ్ధమోహనంగా నవ్వింది. ప్రతి నమస్కారం చేస్తూ మందహాసం చేశాడు ప్రమోద్. కోటేరు తీరిన ముక్కూ, చక్కని పలువరసా, కళ్ళో ఒక అమాయకమైన మెరుపు. మామిడిపండు రంగు, చూడముచ్చటైన విగ్రహం, అందమైన వారిజాల తాలో చేరే స్మార్ట్‌వన్ సుశీల.

డ్యూటీని అశ్రద్ధ చేయడం, పిరియడులో మేగజైన్స్ చదవడం కాక సబ్జక్టుకూ విద్యార్థులకు న్యాయం చేయాలనే తపనతో పనిచేస్తాడు ప్రమోద్.

ప్రతిరోజు ఉదయం రెండో పిరియడు మధ్యాహ్నం మొదటి పిరియడు సునీలకు ప్రమోద్‌కు లీజు. అసలే క్లర్కు కూడా లేని స్కూల వడంతో కాళీ పిరియడ్లలో సునీలకు ప్రమోద్‌కు కలిపి, బిల్స్ ప్రిపేర్ చేయడమో, పైకి పంపించాల్సిన

—డి. శివప్రసాద్

... పనులు చేస్తుంటారు. సహజంగా ... పని కాదనే మనస్తత్వంలేని ప్రమోద్ మరి ... సీనా యిచ్చిన పని చేస్తుంటాడు. మొదటి ... సునీల ప్రమోద్‌తో కలిసిపోయి చక్కగా ... మాట్లాడుతోంది. ఆమెకది సహజగుణం. ఈ

... ఉపాధ్యాయులందరు వ్యవసాయం, వ్యాపారాలు చూసుకుంటారు. మీరు ప్రైవేట్లు చెప్పుకోండి మాస్టారూ! ఆదాయం వస్తుంది అంటూ ఉచిత సలహా యిచ్చింది.

ఒకరోజు ఆఫీసు పని చేస్తూ, మీ వారేం చేస్తారు మేడమ్? ప్రమోద్ అడిగాడు. బహుశా ఆయన

... టీచరో, ఏదైనా ఇతర డిపార్ట్‌మెంటో అని ఊహిస్తూ. కొంచెం నిరాశ, ఒక స్తబ్ధతను కనపరుస్తూ 'ఇంకా మీకు తెలీదా? ఎవర్నడిగినా చెబుతారు లెండి! ఆయనతో నాకు సంబంధం లేదు. అంది డెలిబరేట్‌గా సారీ! మిమ్మల్ని అనవసరంగా కదిలించాను. షాక్ తిన్నవాడిలా

